News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :269 | ఖమ్మం | బుధవారం నవంబర్ 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి రాలేదు

- 15 రోజులుగా ఆయన వద్దే దస్త్రం
- అనుమతుల నుంచి తప్పించుకోవడానికే ఢిల్లీ చుట్టూ కేటీఆర్ చక్కర్లు
- సృజన్‌రెడ్డి కంపెనీకి గత ప్రభుత్వంలో రూ.వేల కోట్ల కాంట్రాక్టులు
- అధికారులపై దాడి చేసినవారిని, ప్రోత్సహించినవారిని వదలం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతిపై విచారణకు అనుమతి కోరుతూ తెలంగాణ గవర్నర్‌కు ఏసీబీ లేఖ రాసి 15 రోజులైనా ఇప్పటివరకూ అనుమతి రాలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విచారణకు నిబంధనల ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతూ పంపిన దస్త్రం ఆయన వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. విచారణకు అనుమతి నుంచి తప్పించుకోవడానికే దిల్లీ చుటూ వివరాలు 2లో..



# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి వెనుక కుట్ర!

- కీలకంగా వ్యవహరించిన బీఆర్ఎస్ కార్యకర్త సురేశ్
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యేపట్నం నరేందర్‌రెడ్డి అనుచరుడిగా గుర్తింపు
- అటాక్‌కు కొద్ది గంటల ముందు బీఆర్ఎస్ నేతకు 42 సార్లు ఫోన్లు
- పరారీలో సురేశ్, 16 మంది అరెస్టు
- అందరి కాల్‌డేటా తీస్తున్న పోలీసులు

వివరాలు 2లో..

## దాడి చేసినోళ్లను, చేయించినోళ్లను ఎవరినీ వదలం

- ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే
- లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- అధికారులపై దాడిని కేటీఆర్, బీఆర్ఎస్ సమర్థించడమేంది?
- రేపు మీపైనా ఇట్ల జరిగితే సమర్థిస్తరా?
- దాడులు చేసినా, ప్రేరేపించినా చూస్తూ ఊరుకోం.. అందరి సంగతి తేలుస్తం
- కేసుల విచారణ నుంచి తప్పించు
- కునేందుకే ఢిల్లీలో కేటీఆర్ చక్కర్లు
- బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం మరోసారి బట్టబయలు
- అమృత్ టెండర్ల వ్యవహారంలో ఎక్కడైనా పోరాటం చేసుకోవచ్చని వ్యాఖ్య



## కాశ్మీర్‌లో టెర్రరిస్టులకు అమెరికా వెపన్స్



- ఐఎస్ఐ అందజేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల వెల్లడి
- భద్రతా బలగాల్లో కలవరం
- అఫ్గాన్‌లో యూఎస్ సైనికులు వదిలిపెట్టిన ఆయుధాలేనని నిర్ధారణ

వివరాలు 2లో..

## మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం..



- ఎన్డీయే కూటమి కోసం ప్రచారం చేయనున్న ఏపీ డిప్యూటీ సీఎం
- బీజేపీ కూటమిని గెలిపించాలని మహారాష్ట్ర ఓటర్లను కోరనున్న పవన్
- తెలుగు వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ నెల 16, 17 తేదీల్లో ప్రచారం

వివరాలు 2లో..

## ఖర్గే తెలంగాణకు వచ్చి మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూడాలి

- తెలంగాణకు కాంగ్రెస్ అతిపెద్ద మేకల వ్యాపారిని అందించిందని ఎద్దేవా
- ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొంటున్నట్లు కొంటున్నారని విమర్శ
- ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని మండిపాటు



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓసారి తెలంగాణకు వచ్చి... ఇక్కడ మేకల వ్యాపా రం ఎంత బాగా నడుస్తుందో చూస్తే ఆశ్చర్యపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అతిపెద్ద మేకల వ్యాపారిని అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యంగ్యం ప్రదర్శించారు. ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొన్నట్లు కొంటున్నారని విమర్శించారు. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో దూకుడు

మరో నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు!

మునుగోడు ఉపఎన్నిక లావాదేవీల వ్యవహారంపై విచారణ

త్వరలో మరికొందరు కీలక ప్రజాప్రతినిధులకు తాఖీదులు?

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు పోలీసు అధికారులకే పరిమితమైన దర్యాప్తు రాజకీయ కోణం సంతరించుకుంటోంది. నల్గొండ జిల్లా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఇప్పటికే నోటీసు జారీ చేసిన పోలీసులు.. తాజాగా మరో నలుగురు మాజీ ఎమ్మెల్యేలనూ విచారణకు పిలిచినట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు మాజీలతోపాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మరో ఇద్దరికి నోటీస్ ఇచ్చినట్లు సమాచారం. మునుగోడు ఉపఎన్నిక వివరాలు 2లో..



## ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

- తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 5న గ్రూప్-2 మెయిన్స్
- పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం సరిపోదన్న అభ్యర్థులు
- ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేసిన పలువురు ఎమ్మెల్సీలు
- అందరి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ
- ఫిబ్రవరి 23కి గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా




వివరాలు 2లో..

## పథకం ప్రకారమే కలెక్టర్‌పై దాడి..

ఈ ఘటన వెనక ఎవరున్నా వదిలే ప్రసక్తే లేదు:

- కలెక్టర్‌పై దాడి ఘటన... తీవ్రంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు
- దాడికి కుట్రదారులెవరో విచారణ చేస్తాం
- లగచర్లలో సభాస్థలి వద్దకు రైతులు రాకుండా అడ్డుకున్నారన్న మంత్రి
- రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ చూశారన్న మంత్రి



వివరాలు 2లో..

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం



- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ

వివరాలు 2లో..

## సుప్రీంలో జగన్ అక్రమాస్తుల కేసు మరో ధర్మాసనానికి

- 'నాట్ బిఫోర్ మి' చెప్పిన జస్టిస్ సంజయ్ కుమార్
- విచారణను మరో ధర్మాసనానికి మార్చిన సీజేఐ
- ఎంపీ రఘురామ దాఖలు చేసిన పిటిషన్లు రెండూ జస్టిస్ ఓకా బెంచ్ కు మార్పు

వివరాలు 2లో..



సుప్రీంకోర్టులో వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసు విచారణను మరో ధర్మాసనానికి అప్పగించింది. ఇప్పటి వరకు ఈ కేసులో వాదనలు విన్న సీజేఐ బెంచ్.. తాజాగా మరో బెంచ్ ముందుకు పంపిస్తూ నిర్ణయం తీసుకుంది.

## వైసీపీ సోషల్ మీడియా గుట్టు బయటపెట్టిన వర్రా!



- వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు
- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో వర్రా రవీంద్రారెడ్డి అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి
- ఆ ముగ్గురే కీలకమని రిమాండ్ రిపోర్టులో వెల్లడి

వివరాలు 2లో..

# దాడి చేసినోళ్లను, చేయించినోళ్లను ఎవరినీ వదలం: సీఎం రేవంత్‌రెడ్డి

వికారాబాద్ కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడ్డవాళ్లను, అందుకు ప్రోత్సహించిన వాళ్లను ఎట్టపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. లగచర్ల ఘటన వెనుక ఎంతటి వారున్నా ఊచలు లెక్క పెట్టాల్సిందేనని ఆయన అన్నారు. దాడులను ఖండించాల్సింది పోయి దాడి చేసినవాళ్లనే బీఆర్ఎస్ నేతలు పరామర్శించడం ఏమిటని మండిపడ్డారు. ఇలాంటి దాడులు బీఆర్ఎస్ నేతలపై జరిగితే కేటీఆర్ సమర్థిస్తరా? అని ఆయన నిలదీశారు.

"అధికారులపై దాడులను బీఆర్ఎస్ ఎందుకు ఖండించడం లేదు? దాడి చేసినవాళ్లను ఎలా పరామర్శిస్తరు? దాడులను ప్రోత్సహించేందుకేనా మీ పరామర్శలు? భూసేకరణ చేయాల్నా వద్దా అనేదానిపై బీఆర్ఎస్ సహా ఎవరైనా అభిప్రాయం చెప్పొచ్చు.. భూమి కోల్పోతున్నవాళ్లు నిరసన తెలుపొచ్చు.. అందులో తప్పు లేదు. కానీ.. అధికారుల మీద పాశవికంగా దాడి చేసి, వారిని చంపేందుకు ప్రయత్నించడాన్ని బీఆర్ఎస్ ఏ రకంగా సమర్థించుకుంటుంది?" అని ఫైర్ అయ్యారు. మంగళవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అవినీతిపై విచారణకు గవర్నర్ ఇచ్చే అనుమతి నుంచి తప్పించుకునేందుకే ఢిల్లీ చుట్టూ కేటీఆర్ చక్కర్లు కొడ్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ చీకటి బంధం కేటీఆర్ ఢిల్లీ టూర్‌తో మరోసారి బయటపడుతున్నదని అన్నారు. "బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతిపై ఇప్పుడు విచారణ మొదలైంది. ఆ విచారణకు జవాబు చెప్పకుండా ఎదురు దాడికి కేటీఆర్ ప్రయత్నిస్తున్నడు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఏ విషయం మీదైనా చర్చకు సిద్ధం

అధికారులపై దాడులను ఎవరైనా సమర్థిస్తారా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. కానీ, బీఆర్ఎస్ నాయకులు, కేటీఆర్ మాత్రం సమర్థిస్తున్నారని.. ఇదే దాడి రేపొద్దుగల్ల బీఆర్ఎస్ నాయకులపై జరిగితే కూడా ఇట్లనే సమర్థిస్తరా? అని నిలదీశారు. "పదేండ్లు అన్యాయం చేసి్రని మీపై(బీఆర్ఎస్ నేతలపై) ఎవరైనా దాడి చేస్తే సమర్థిస్తరా? ఖచ్చితంగా దాడులను ఖండించాల్సిందే. దాడులు చేసినవాళ్లపై, ప్రోత్సహించినవాళ్లపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ఎంతవారున్నా ఎంత పెద్దోళ్లున్నా ఊచలు లెక్కపెట్టక తప్పదు. దాడులు చేసేవాళ్లకు అండగా నిలబడ్తామని కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు అంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఉరుకోదు. బీఆర్ఎస్‌పైనే దాడి జరిగితే చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నేతలు అడగరా? ఏ విషయం మీదనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రత్యక్షంగా దాడులు చేసినవాళ్లను, దాడులను ప్రోత్సహించినోళ్లను, ప్రోత్సహించినోళ్ల వెనుక అండగా నిలబడ్డోళ్లను ఎవరినీ వదలం. అందరి సంగతి రాష్ట్ర ప్రభుత్వం తేలుస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

### బీఆర్ఎస్ నేతలు మెదళ్లు కూడా కోల్పోయి్రను

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతుంటే దానిపై చర్చ జరగొద్దన్న ఉద్దేశంతోనే కేటీఆర్ తనపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అమృత్ టెండర్ల వ్యవహారంపై లీగల్ ఫైట్ చేసుకోవచ్చని కేటీఆర్‌కు సూచించారు. "ఈ టెండర్ల వ్యవహారంలో కేటీఆర్ చెప్తున్న సృజన్‌రెడ్డి అనే వ్యక్తి ఉపేందర్ రెడ్డికి అల్లుడు. ఉపేందర్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సృజన్ రెడ్డి కంపెనీకి బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయల వర్క్స్ ఇచ్చారు. ఇది ఆన్ రికార్డ్. ఇప్పుడు మాపై ఆరోపణలు చేస్తున్న కేటీఆర్.. ఎక్కడైనా వాటిపై విచారణకోసం చెప్పుకోవచ్చు. కోర్టులో కేసు వేసుకోవచ్చు. న్యాయపరమైన పోరాటం చేసుకోవచ్చు. కేవలం ఆయన కుటుంబం దోచుకున్న వాటిపై చర్చ జరగకుండా ఉండేందుకే నాపై ఆరోపణలు చేయాలనుకుంటున్నడు" అని సీఎం అన్నారు. బీజేపీని అతిపెద్ద అవినీతి పార్టీ అంటూ చెప్పిన కేటీఆరే ఇప్పుడు అదే పార్టీ నేతల దగ్గరకు వెళ్లి లెటర్లు ఇవ్వడాన్ని ఎట్ల అర్థం చేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్రలో బీజేపీకి బీఆర్ఎస్ వంతపాడుతున్నదని.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని గులాబీ నేతలు చెప్పడం వెనుక బీజేపీకి ఓటు వేయాలని చెప్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందానికి ఇది మరో నిదర్శనమని వ్యాఖ్యానించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో వాళ్లు అధికారం కోల్పోయి్రను.. రెండోసారి డిపాజిట్లు కోల్పోయి్రను.. మూడోసారి మెదళ్లు కూడా కోల్పోయి్రను. వాళ్లను చూసి జాలిపడటం తప్ప వాళ్ల గురించి చర్చించుకోవడంలో ప్రయోజనం లేదు" అని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేశారు.

### ట్వంటీ-ట్వంటీ ఫార్మాట్‌కు కాంగ్రెస్ మారాలి

దేశంలో బీజేపీ హిట్ ఔట్ లేదా గెట్ ఔట్ పాలిటిక్స్ చేస్తున్నది. కాంగ్రెస్ నేతల్లో హ్యూమన్ టచ్ ఉన్నందున అలాంటి రాజకీయాలు చేయలేకపోతున్నరు. పని ఉంటే బీజేపీ నేతలు ఎవరినైనా ఆలింగనం చేసుకుంటరు. పని ముగిశాక కనీసం తిరిగి కూడా చూడరు. కాంగ్రెస్ తన ఫార్మాట్‌ను మార్చుకోవాల్సి ఉందని ఒక రాజకీయవేత్తగా భావిస్తున్న. ఇప్పటికీ కాంగ్రెస్ లీడర్లు టెస్ట్ ఫార్మాట్ ఫాలో అవుతున్నరు. ట్వంటీ%-% ట్వంటీ ఫార్మాట్‌కు మారాల్సిన అవసరం ఉంది. ఫార్మాట్‌ను అప్ గ్రేడ్ లేదా రీ డిజైన్ చేసుకోవాలి. సీఎం రేవంత్‌రెడ్డి

# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి వెనుక కుట్ర!

వికారాబాద్‌జిల్లా లగచర్లలో కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులపై సోమవారం జరిగిన దాడి వెనుక రాజకీయ కుట్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలను సేకరిస్తున్నారు. దాడిలో కీలక నిందితుడిగా భావిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్త సురేశ్ పరారీలో ఉన్నాడు. సురేశ్ పక్కా ప్లాన్ ప్రకారమే కలెక్టర్‌ను, ఇతర అధికారులను ప్రజాభిప్రాయ సేకరణ సభ నుంచి గ్రామానికి తీసుకెళ్లినట్లు పోలీసులు చెప్తున్నారు.

గ్రామంలో కలెక్టర్ నాలుగు అడుగులు వేయగానే.. కొందరు దాడికి తెగబడ్డారని, ఇదంతా పథకం ప్రకారమే జరిగినట్లు తెలుస్తున్నదని అంటున్నారు. సురేశ్ వెనుక ఎవరున్నారు? దాడికి ముందు అతడు ఎవరెవరితో మాట్లాడారు? అనే వివరాలు రాబడ్తున్నారు. దాడికి ముందు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో 42 సార్లు సురేశ్ ఫోన్ మాట్లాడినట్టు పోలీసులు గుర్తించారు.

### సురేశ్‌ది కీలకపాత్ర

సురేశ్ మాట మీద లగచర్లకు వెళ్లిన కలెక్టర్‌తో ఎవరూ మాట్లాడడానికి సిద్ధంగా లేకపోగా.. నినాదాలు చేస్తూ దాడి చేశారు. దీన్నిబట్టి ఈ దాడికి బీఆర్ఎస్ లీడర్‌సురేశ్ రెచ్చగొట్టిన మాటలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. కలెక్టర్ రాకముందే సురేశ్ అక్కడి గ్రామస్తులను రెచ్చగొట్టి రాళ్లు, కర్రలతో సిద్ధంగా ఉంచాడని, ప్లాన్‌ప్రకారం అక్కడికి వచ్చిన కలెక్టర్‌ను, ఇతర అధికారులను తీసుకువెళ్లి దాడి చేయించినట్టు తమ ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు ఇదివరకే ప్రకటించారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, అందుకే దాడి చేశారని చూపించేందుకు, దీనివల్ల ఒక పార్టీకి లబ్ధి జరిగేలా చేసేందుకు సురేశ్ ఇలా చేశారని తెలుస్తున్నది. దాడి చేసిన తర్వాత సురేశ్‌తోపాటు మరికొందరు దొరక్కుండా పరారయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### సురేశ్.. మాజీ ఎమ్మెల్యే అనుచరుడు

కలెక్టర్‌ను లగచర్లకు తీసుకుపోయిన బీఆర్ఎస్ కార్యకర్త సురేశ్ ఓ మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడిగా తెలుస్తున్నది. ఇప్పటికే ఆయన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, హరీశ్‌రావు, ఇతర లీడర్లను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. పట్నం నరేందర్‌రెడ్డి మంగళవారం దీనిపై స్పందించారు. 'సురేశ్ మా పార్టీ కార్యకర్త. రోజూ నాకు ఫోన్లు చేస్తూ ఉంటాడు. అధికారులపై దాడి రోజు కూడా నాకు ఫోన్ చేశాడు. అతడికి అక్కడ భూమి ఉంది. ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరిస్తున్నాం అని చెప్పాడు. బహిష్కరించమని చెప్పా' అని స్పష్టం చేశారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి,

ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు.తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## వైసీసీ సోషల్ మీడియా గుట్టు బయటపెట్టిన వర్రా!

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. వైసీపీ సోషల్ మీడియాలో సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి, సుమా రెడ్డి ,కీలకమైన వ్యక్తులు అని వర్రా వెల్లడించాడు. మొదట్లో వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వివేక్ రెడ్డి సూచనలతో పోస్టులు పెట్టామని, ఆ తర్వాత సజ్జల భార్గవరెడ్డి బాధ్యతలు అందుకున్నాక మరింతగా విజృంభించామని చెప్పాడు. వైసీపీకి వ్యతిరేకంగా టీవీ చానళ్లలో మాట్లాడే వాళ్లని తాము టార్గెట్ చేశామని... నేతలు వారి కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టామని వివరించాడు. గతేడాది సెప్టెంబరులో పవన్ కల్యాణ్, వారి పిల్లలపై పోస్టులు పెట్టినట్టు వర్రా అంగీకరించాడు. అయితే, ఆ పోస్టులు తొలగించాలని వెంకటాద్రి అనే వ్యక్తి వచ్చాడని, రూ.2 లక్షలు ఇస్తే ఆ పోస్టులు తొలగిస్తానని అతడిని డిమాండ్ చేసినట్టు తెలిపాడు. 2020 నుంచి ఐప్యాక్ టీమ్ ద్వారా కంటెంట్ వచ్చేదని, తాము ఫేస్ బుక్ లో పోస్టు చేసేవాళ్లమని తెలిపాడు. జగనే కావాలి, జగనన్న రావాలి యాప్ లోనూ పోస్టు చేసేవాళ్లమని పేర్కొన్నాడు. జడ్జిలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాలని సజ్జల భార్గవరెడ్డి ఒత్తిడి తెచ్చాడని వర్రా పేర్కొన్నాడు. గత ఏడాది నుంచి నా ఫేస్ బుక్ ఐడీతో భార్గవరెడ్డి పోస్టులు పెడుతున్నాడు అని వర్రా వెల్లడించాడు. వైఎస్ షర్మిల, విజయమ్మ, సునీతలపై అభ్యంతరకర పోస్టులు పెట్టాలని అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి తమకు సూచించడంతో పాటు, కంటెంట్ కూడా ఇచ్చేవాడని తెలిపాడు. ఆ పోస్టులు ఏ విధంగా ఉండాలన్నది అవినాశ్ రెడ్డి, రాఘవరెడ్డి చర్చించుకునేవాళ్లని వెల్లడించాడు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో అరెస్టయిన వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు కోర్టులో హాజరుపర్చగా... న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడం తెలిసిందే.

# కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి రాలేదు

- మొదటి పేజి తరువాయి
కేటీఆర్ చక్కర్లు కొడుతున్నారన్నారు. దీని ద్వారా భాజపా, భారాస చీకటి బంధం బయటపడుతోందన్నారు. ఒకవైపు కేసీఆర్ అవినీతిపై తాము చర్యలు తీసుకుంటుంటే.. మరోవైపు భాజపా సాయపడుతోందని ఆక్షేపించారు. దిల్లీలో మంగళవారం ఒక ఆంగ్ల పత్రిక నిర్వహించిన సదస్సులో, అనంతరం విలేకరులతో రేవంత్ మాట్లాడారు. "గతంలో మహారాష్ట్రకు చెందిన చాలామంది నేతలు భారాసలో చేరారు. కానీ, అక్కడ ఆ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదు? అక్కడ మోదీని ఓడించాలని, తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన శరద్ పవార్‌ను గెలిపించాలని కేసీఆర్ ఎందుకు అడగటం లేదు? తెలంగాణలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని, కాంగ్రెస్‌కు ఓటేయొద్దని చెప్పడం ద్వారా మోదీ కూటమికి ఓటేయాలని భారాస వారు చెబుతున్నారు.

### సర్వేలో సమాచారమిస్తే మరింత సంక్షేమం

"కులగణన సర్వేపై భాజపా, భారాసలు రాద్ధాంతం చేస్తున్నాయి. ప్రభుత్వం సేకరించే సమాచారం బయటపెట్టం. వ్యక్తిగత గోప్యతపై చట్టం ఉంది. దాని ప్రకారం డేటా ఎవరికీ ఇవ్వరు. మొబైల్ సిమ్ కావాలంటే ప్రైవేటు సంస్థలకు ప్రజలు తమ సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వంపై భరోసాతో సర్వేలో వివరాలు చెప్పాలి. రిజర్వేషన్ల అమలు, సంక్షేమం కోసం కులగణన డేటా అవసరం. సరైన వివరాలిస్తే సంక్షేమ కార్యక్రమాల్ని ఇంకా బాగా అమలు చేస్తాం. ఇతరుల మాదిరిగానే అదానీ, అంబానీలకు పెట్టుబడులకు అవకాశాలు ఇస్తాం. పీపీపీ పద్ధతిలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. దానికి అదానీ రూ.100 కోట్లు ఇస్తే ఎలా తిరస్కరిస్తాను? అవి తెలంగాణ యువతకు ఉపయోగపడతాయి. ప్రజలు ఏమైనా చెబితే అది నేరుగా సీఎంకు చేరేలా యాప్ ఉండాలి. సీఎస్ నుంచి పంచాయతీ కార్యదర్శి వరకూ ఫైళ్లు నిర్వహించడం పాత పద్ధతి. పదేళ్ల తర్వాతే నేను కేంద్రంలోకి వస్తాను. ఇప్పుడు ట్వంటీ20 రాజకీయాలు నడుస్తుండగా.. మా నేతలు కొందరు టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నారు. అలాంటివారు ఫార్మాట్ మార్చుకోవాల్సిన అవసరం ఉంది.

### అధికారులపై దాడి చేసినవారిని సమర్థిస్తారా?

కొడంగల్‌లో మా కుటుంబ సభ్యుల కోసం భూసేకరణ చేస్తున్నామని ఆరోపిస్తున్నారు. అధికారులపై దాడి జరిగితే పదేళ్లు అధికారంలో ఉన్నవారు ఖండించాల్సిందిపోయి దాడిచేసిన వారిని సమర్థిస్తారా? భూసేకరణ చేయాలా? వద్దా? అన్నది వేరే విషయం. దానిపై భారాసకు ఏ అభిప్రాయం ఉన్నా చెప్పొచ్చు. భూములు కోల్పోతున్నవారు నిరసన తెలపడంలో తప్పులేదు. కానీ, అధికారులపై పాశవికంగా దాడి చేయడాన్ని భారాస ఎలా సమర్థించుకుంటుంది? దాడి చేసినవారు, ప్రోత్సహించినవారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ఎంత పెద్దవాళ్లున్నా ఊచలు లెక్కపెట్టక తప్పదు.

### నాపై అవాస్తవ ఆరోపణలు

నా బావమరిది అంటూ కేటీఆర్ ఆరోపిస్తున్న సృజన్‌రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి అల్లుడు. రెడ్డి అయినంతమాత్రాన నా బంధువని, నేను పనులు ఇచ్చానని చెప్పడం పూర్తి అబద్ధం. అదే సృజన్‌రెడ్డి కంపెనీకి భారాస ప్రభుత్వంలో రూ.వేల కోట్ల పనులు ఇచ్చారు. అందుకు సంబంధించిన రికార్డులున్నాయి. కేటీఆర్ కుటుంబం చేసిన అవినీతిపై చర్చ లేకుండా చేయడానికే నాపై ఆరోపణలు చేయాలనుకుంటున్నారు. నాపై ఆయన న్యాయపరంగా పోరాటం చేసుకోవచ్చు. భాజపాయే అతిపెద్ద అవినీతి పార్టీ అని, దాన్ని అంతం చేయడమే తమ లక్ష్యమని ప్రకటించిన కేటీఆర్.. ఇప్పుడు ఆ పార్టీ వాళ్ల దగ్గరకు వెళ్లి లేఖలు ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

### గుజరాత్‌కు ప్రధానిలా మోదీ..

మోదీ గుజరాత్‌కు ప్రధానిలా పనిచేస్తున్నారు. ప్రతి పెద్ద ప్రాజెక్టు అక్కడికే వెళ్తోంది. ప్రతి రాష్ట్రం అభివృద్ధి కాకుండా 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా దేశం ఎలా రూపుదిద్దుకుంటుంది? హైదరాబాద్‌లో ఐటీ, ఫార్మాలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారు. ఇక్కడ కాకుండా అహ్మదాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలంటే ఎలా? జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజన చేస్తే దక్షిణాదికి అన్యాయం జరుగుతుంది. చిన్న రాష్ట్రాలే త్వరగా అభివృద్ధి చెందుతాయి. అందుకు యూపీని 3 రాష్ట్రాలుగా విభజించాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### సీఎం రేవంత్‌రెడ్డితో నెదర్లాండ్స్ రాయబారి భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం దిల్లీలో నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరాడ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. దిల్లీకొచ్చిన ముఖ్యమంత్రితో ఆయన అధికార నివాసంలో నెదర్లాండ్స్ రాయబారి భేటీ అయ్యారు.

నేడు ముంబయికి రేవంత్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఉదయం దిల్లీ నుంచి ముంబయికి వెళ్లనున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో రేవంత్ సమావేశమవుతారు. అక్కడ కొనసాగుతున్న ప్రచారం, ఇచ్చిన హామీలు తదితర అంశాలపై చర్చల్లో పాల్గొంటారు. అక్కడి కూటమి పార్టీ నేతలతో ప్రచార వ్యూహాలపై సీఎం చర్చిస్తారు. అనంతరం రాత్రికి హైదరాబాద్‌కు చేరుకోనున్నట్లు తెలుస్తోంది.

## పథకం ప్రకారమే కలెక్టర్‌పై దాడి..

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 2024, నవంబర్ 12న సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై

భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఖరాఖండిగా మంత్రి చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఖర్గే తెలంగాణకు వచ్చి మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూడాలి

- మొదటి పేజి తరువాయి
ఎన్నికల్లో ఖర్గే మాట్లాడుతూ... ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యేలను మేకలను కొంటున్నట్లుగా కొంటున్నారని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్‌ను తెరిచిందని ఎద్దేవా చేశారు.మీ ముఖ్యమంత్రి మా (బీఆర్ఎస్) ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. తెలంగాణ మేకల మార్కెట్‌కు తాను ఖర్గేను స్వాగతిస్తున్నానన్నారు. ఇప్పటికే తమ పార్టీకి చెందిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఖర్గే గారు, దేశంలోనే అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్ కాంగ్రెస్‌దే అన్నారు. అసలు ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి ఫిరాయింపులపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు.

## ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా

ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. వచ్చే ఏడాది జనవరి 5న జరగాల్సిన ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23కి వాయిదా వేశారు. పరీక్ష తేదీ ప్రకటించినప్పటి నుంచి పరీక్ష నిర్వహించే తేదీ మధ్య కనీసం 90 రోజుల పాటు సమయం ఉండాలి. అయితే, ఈసారి ఆ సమయం 60 రోజులే ఉండడంతో, పరీక్షకు సన్నద్ధం కాలేమన్న ఆందోళన గ్రూప్-2 అభ్యర్థుల్లో వ్యక్తమైంది. దాంతో వారు ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ అనురాధను కలిసి, గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల తేదీని మార్చాలని, పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు తమకు మరికొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ఉత్తరాంధ్రకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ

చిరంజీవిరావు కూడా ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ ను కలిసి, మెయిన్స్ పరీక్షను మరికొన్ని రోజుల పాటు వాయిదా వేయాలని గ్రూప్-2 అభ్యర్థుల తరఫున కోరారు. అదనంగా మరో 30 రోజుల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఏపీపీఎస్సీకి ఇదే తరహా విజ్ఞప్తులు చేశారు. ఈ నేపథ్యంలో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న ఏపీపీఎస్సీ చైర్ పర్సన్ అనురాధ గ్రూప్-2 మెయిన్స్ ను మరో తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈసారి గ్రూప్-2 ప్రిలిమ్స్ కు 4.04 లక్షల మంది హాజరుకాగా, 92 వేల మంది మెయిన్స్ కు అర్హత సాధించారు.

## మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం..

:మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నెల 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ప్రచారాన్ని ఉద్ధృతం చేశాయి. ఈ క్రమంలోనే బీజేపీ అధిష్ఠానం మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ తో ప్రచారం చేయించనుంది. ఈ నెల 16, 17 తేదీల్లో పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో బీజేపీ కోసం ప్రచారం చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన విషయం తెలిసిందే. ఎన్డీయే కూటమిలో భాగమైన జనసేన.. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి సహకరించనుంది. రెండు రోజుల పాటు ప్రచారం చేసేందుకు పవన్ కల్యాణ్ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సుప్రీంలో జగన్ అక్రమాస్తుల కేసు మరో ధర్మాసనానికి

- మొదటి పేజి తరువాయి
అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ పై బయట ఉన్న సంగతి తెలిసిందే. ఈ బెయిల్ ను రద్దు చేయాలంటూ రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు.దీంతో పాటు ఈ కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలంటూ రఘురామకృష్ణరాజు మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. కాగా, సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినప్పటికీ సీబీఐ కేసుల్లో తీర్పు తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. దీనిపై సుప్రీంకోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది.జగన్ అక్రమాస్తుల కేసు మంగళవారం విచారణకు రాగా.. సీజేఐ బెంచ్ లోని జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మి' చెప్పారు. దీంతో కేసును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో ధర్మాసనానికి మార్చారు. గత విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కుమార్ నాట్ బిఫోర్ మి చెప్పినా పొరపాటున మంగళవారం మళ్లీ లిస్ట్ అయినట్లు సీజేఐ తెలిపారు. ఈ కేసును జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం డిసెంబర్ 2వ తేదీన విచారిస్తుందని తెలిపారు. ఎంపీ రఘురామ దాఖలు చేసిన రెండు పిటిషన్లనూ జస్టిస్ ఓకా ధర్మాసనమే విచారిస్తుందని చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో దూకుడు

- మొదటి పేజి తరువాయి
సమయంలో ఎమ్మెల్యేలుగా ఉన్న వీరు అప్పట్లో వ్యవహరించిన తీరుపై విచారణ చేసే అవకాశం కనిపిస్తోంది. నాటి లావాదేవీలకు సంబంధించి ప్రశ్నించనున్నట్లు సమాచారం. అయితే నోటీసుల విషయాన్ని పోలీస్ ఉన్నతాధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. వీరిని ప్రశ్నించిన తర్వాత మరికొందరు కీలక ప్రజాప్రతినిధులకూ నోటీసులు జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. రూ.7 కోట్ల సొమ్ముపై ఇప్పటికే ఆధారాలు.. ఇదే కేసులో అరెస్టయి ప్రస్తుతం జైల్లో ఉన్న అదనపు ఎస్పీ(సస్పెండెడ్) తిరుపతన్నతో ఫోన్ సంభాషణల నేపథ్యంలో చిరుమర్తి లింగయ్యను ఈనెల 11న విచారణకు రావాలని పోలీసులు నోటీస్ ఇవ్వగా.. 14న వస్తానని ఆయన సమాధానమిచ్చారు. తిరుపతన్న క్రితంసారి శాసనసభ ఎన్నికల సమయంలో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి అభ్యర్థుల, ప్రతిపక్ష నేతల కదలికలపై తన బృందంతో సాంకేతిక నిఘా ఉంచారు. ప్రత్యర్థి పార్టీలకు ఆర్థిక వనరులు అందకుండా నియంత్రించేందుకు ఈ బృందం పనిచేసిందని దర్యాప్తు అధికారులు ఇప్పటికే గుర్తించారు. మునుగోడు ఉపఎన్నిక సమయంలో ఓ ప్రధాన పార్టీ తరఫున రూ.7 కోట్లను తరలించినట్లు ఫోన్ అక్రమ ట్యాపింగ్ దర్యాప్తులో వెల్లడైంది. ఆ సొమ్మును ఓ పోలీస్ ఉన్నతాధికారి స్వయంగా ఎస్కార్ట్ ఇచ్చి పంపించినట్లు గుర్తించారు. సొమ్మును తరలించిన సమయంలో ఎస్కార్ట్‌గా వెళ్లిన క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బంది నుంచి ఇప్పటికే వాంగ్మూలం సేకరించారు. ఈ క్రమంలోనే తాజాగా మాజీ ఎమ్మెల్యేలను విచారణకు పిలవడం చర్చనీయాంశంగా మారింది.

## నాయిని రామ్ రెడ్డి గారి కుటుంబానికి పాల సంఘం నుండి ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**పల్లెర్ల:గత కొంత కాలంగా పల్లెర్ల పాల సంగంలో పనిచేస్తున్న నాయిని రాంరెడ్డి గారు అనారోగ్య కారణంగా కొద్ది రోజుల క్రితం చనిపోయారు...వారి కుటుంబానికి పాలసంగం చైర్మన్ వస్తూపుల మరియమ్మ 5000 రూపాయలు పాల సంగం నుంచి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోలిపురం నరసింహారెడ్డి,నాయిని రోషిరెడ్డి,వంటిపేంటి నర్సిరెడ్డి,వంటిపెంటి పద్మారెడ్డి,సోలిపురం నవీన్ రెడ్డి,బొల్లెపల్లి శంకర్,నాయిని పుల్లారెడ్డి,పెసరికాయల నర్సిరెడ్డి,మరియు వేతనకార్యదర్శి పాలగాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్. పై తహసిల్దార్ పై జరిగిన దాడిపై

- దాడిని ఖండిస్తున్న చేగుంట తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది



**నవంబర్ 12 (సీ కె న్యూస్)** చేగుంట : చేగుంట మండల కేంద్రంలో మంగళవారం నాడు చేగుంట తహసిల్దార్ నారాయణ ఆధ్వర్యంలో, ఫార్మ సిటీ భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కై వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పై ప్రత్యేకాధికారి పై మరియు తహశీల్దార్ లపై నిన్న జరిగిన దాడిని ఖండిస్తూ 12 . 11 . 24 నాడు చేగుంట తహసీల్దార్ కార్యాలయంలో, నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, చేగుంట తాసిల్దార్ సి నారాయణ, తూప్రాన్ డివిజన్ సెక్రెటరీ, ఎం నర్సింగ్ యాదవ్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

## మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు ఎం: మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగారపు చంద్రయ్య గారి భార్య మారెమ్మ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది... వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,%లూజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు పంజాల నర్సయ్య,ఎద్దు వెంకన్న,కొండపల్లి ముత్యాలు, జన్నాయికోడె యుగంధర్,కోరే కనకయ్య,ఎలగంధుల శ్రీను, వరికుప్పల శేఖర్, తవిటి రాజు,చిత్తర్ల అనిల్,గుండేగాని కిరణ్, తొండల అనిల్, పోలెపాక గణేష్,రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్, ఇంజమూరి నర్సింహ,గట్టు శ్రీను,గంధమల్ల జగన్, గట్టు రాముకు,కదిరే నర్సింహ,జేరిపోతుల ప్రశాంత్,చెరుకు రాములు, గంగారపు పరుషరాములు తదితరులు పాల్గొన్నారు...

# "ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని మర్యాదపూర్వకంగా కలిసిన అయ్యప్ప కాలనీ ప్రజానీకం.

- రోడ్లు, డ్రైనేజీలు, విద్యుద్దీపాలు మంజూరు కొరకు వినతి పత్రం అందజేత...!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**
భద్రాచలం పట్టణ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయ సమీపం లోని అయ్యప్ప కాలనీ ప్రజలు మంగళవారం క్యాంపు కార్యాలయం వేదికగా గౌరవ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు"ని మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీ సమస్యల పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు తదితర అభివృద్ధి విషయాల పై చొరవ చూపి అభివృద్ధికి సహకరించ గలరని కోరుతూ కాలనీ ప్రజల సమన్వయంతో వినతిపత్రం అందజేసిన అయ్యప్ప కాలనీ ప్రజలు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా కాలనీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటామని త్వరలోనే పరిష్కారం అందేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్ బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చేగుండి శ్రీనివాస్, ఆకుల వెంకట్, పిట్టల లక్ష్మీకాంతం పార్టీ కార్యకర్తలు, అయ్యప్ప కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి భద్రాచలం టౌన్ ప్రెసిడెంట్ గా ఇమంది నాగేశ్వరరావు.

- నియామక ఉత్తర్వులు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మారిల్లి విజయ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాప భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని పలువురికి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ( ఎం.హెచ్.ఆర్.సి) భద్రాచలం టౌన్ ప్రెసిడెంట్ గా ఇమంది నాగేశ్వరరావు ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా నూతన భద్రాచలం టౌన్ ప్రెసిడెంట్ ఇమంది నాగేశ్వరరావు



మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం నిజాయితీగా నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

## బీసీ వసతి గృహంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు.



ఏ.బి.సి.డబ్ల్యూ. ఓ ు విజయలక్ష్మి ప్రారంభించారు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**భద్రాచలంలో బీసీ బాలుర వసతి గృహంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా అధికారి డి బి సి డి ఓ ఇందిరా ఆదేశాల మేరకు భద్రాచలం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి, ఈ ప్రారంభానికి ఏ బి సి డబ్ల్యూ విజయలక్ష్మి కబడ్డీ పోటీలను ప్రారంభించి ఈ ఆటలు పోటీలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి ఈ ఆటలతో పాటు చదువుల్లో కూడా మంచిగా చదువుకొని ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించాలని మంచిగా చదువుకొని పాఠశాలకు వసతి గృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యతలు తీసుకురావాలని కోరారు. ఈ ఆటలు ప్రశాంతమైన వాతావరణం లో బీసీ వసతి గృహంలో ఘనంగా జరిగాయి ఈ ఆటల పోటీలు రెండు రోజులపాటు కోకో, వాలీబాల్, రన్నింగ్ ఆటలు పోటీలు కూడా జరుగుతాయని విజయలక్ష్మి తెలిపారు. ఈ ఆటలు పోటీలలో పాల్గొన్నవారు హై స్కూల్ ప్రధానోపాధ్యారాలు పద్మజ, వసతి గృహ అధికారి నరసింహారావు, టీచర్స్, పిటి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 న మాల ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళన జయప్రదం చెయ్యండి.

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ దాసరి శేఖర్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు సిని గిరి చిట్టి బాబు అధ్యక్షతన జరిగిన మాల మహానాడు భద్రాచలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ దాసరి శేఖర్ మాట్లాడుతూ ఈనెల 15 వ తారీఖున ఖమ్మం లో జరగబోయే మాల మాల ఉద్యోగస్తులు ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న మాల ఉద్యోగస్తులు మాల విద్యార్థులు మాల కార్యకర్తలు అంబేద్కర్ అభిమానులు మాల మాల ఉప కులాలు అందరూ ఐక్యంగా ఉండి సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇకనైనా దళితులు కళ్ళు తెరిచి రాజ్యాధికారం సాధించుకునే విధంగా ముందుకు సాగాలని దాసరి శేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో దేవరాజ్ కాపుల సూరి సువర్ణ రాజు శ్రీను కుమార్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి అరెస్టు చేసిన లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలి!!

- లంబాడి జాతి పై కక్ష కట్టిన రేవంత్ రెడ్డి !!
- లంబాడి జాతిని ఎవ్వరు అణిచివేయలేరు!!
- తగిన సమయంలో బుద్ధి చెప్తాం!!
- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు:భరత్ చౌహాన్
- ఫార్మా కంపెనీల పేరుతో లంబాడి భూములను బలవంతంగా లాక్కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం !



**సి కె న్యూస్ ప్రతినిధి**
వికారాబాద్ జిల్లా,కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లగచర్ల , రోటి బండ తండా , పులిచెర్లకుంట తండా, గడ్డమీది తండా, మైసమ్మ గడ్డ తండా, ఈదుల కుంట తండా, హకీంపేట, పోలేపల్లి, ఈదులపల్లి తదితర గ్రామాల రైతుల భూములను ఫార్మా కంపెనీల పేరుతో లాక్కునేందుకు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్, కాడ అధికారి, స్థానిక తహసీల్దార్ లతో జరిగిన సమావేశంలో అధికారులపై జరిగిన దాడి పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ విచారం వ్యక్తం చేస్తుంది .
దాడికి గల కారణాలు పూర్వాపరాలను పరిశీలిస్తే, లంబాడి గిరిజన రైతులు గతంలో అనేకసార్లు మా భూములు తీసుకోవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని స్థానిక అధికారులను కోరడం జరిగింది. భూములు మాకే కావాలి, మా భూములు లాక్కోవద్దు, అని ఎన్నిసార్లు ప్రాధేయపడిన గానీ డ్రోన్ కెమెరాలతో సర్వేలు చేయిస్తూ, వేరే గ్రామాల ప్రజలను తీసుకొచ్చి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ముగించుకుని మా లంబాడీల భూములను లాక్కోవాలనే ప్రయత్నం చేస్తే ...నిరు పెద రైతులు అగ్రహించి అధికారులపై తమ నిరసనను దాడుల ద్వారా తెలిపారూ. ఈ దాడి కి కారణం ప్రభుత్వ వైఫల్యమే అని అంబాడీ హక్కుల పోరాట సమితి భావిస్తున్నది. ఈ దాడికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించి లంబాడి రైతులను కాపాడి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి తండాల పై దాడులు చేయించి వారి భూములను రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం లో ఫార్మా కంపెనీలకు ధార దత్తం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నది. మా భూములు ఎవరికి ఇవ్వము మేము ఈ భూములను నమ్ముకొని తరతరాలుగా జీవిస్తున్నాము, ఎకరా అర ఎకరా భూములే మాకు జీవన ఆధారము అని ఎంత చెప్పినా పట్టించుకోకపోవడం లేదు. ప్రజా అభిప్రాయం పేరుతో ఫార్మా కంపెనీల కోసం లంబాడీల భూములు గుంజుకొని లంబాడీలను రోడ్డున పడేస్తారా?
పచ్చని పొలాలల పై దాడులు చేస్తారా?
మా భూములు మాకే కావాలి, మా భూములు ఫార్మ కంపెనీలకు ఇవ్వం ,ఈ ఫార్మా కంపెనీలు మాకు వద్దు, అని అన్న రైతులను అర్థరాత్రి అరెస్టులు చేస్తారా?
ఇదేనా ప్రజా సంక్షేమ పాలన ?
ఇదేనా రైతు సంక్షేమ పాలన ?
లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ప్రశ్నిస్తుంది ?
ఫార్మా కంపెనీ పేరిట అత్యంత విలువైన ఖరీదైన లంబాడీల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు.. ఇట్టి ప్రయత్నాన్ని మానుకోకపోతే ప్రజాగ్రహం చూడాల్సి ఉంటుందని లంబాడి హక్కుల పోరాట సమితి హెచ్చరిస్తున్నది అన్నారు

## రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం, రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్కూల్ బెంచీలు పంపిణీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**స్థానిక నన్నపనేని మోహన్ హైస్కూల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం మరియు రోటరీ క్లబ్ భద్రాచలం సంయుక్తంగా నూజివీడు సీడ్స్ వారి ఆర్థిక సౌజన్యం తో స్కూలు విద్యార్థులకు సుమారు 2,50,000/- విలువచేసే స్కూల్ బెంచీలను అందజేశారు.
ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా ఎం ఈ ఓ రమాదేవి స్కూల్ హెడ్మాస్టర్ పులిపాటి రామకృష్ణ అదే విధంగా నూజివీడు సీడ్స్ సేల్స్ హెడ్ కృష్ణ కిలారు హాజరయ్యారు.
రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దార బాలాజీ మాట్లాడుతూ భద్రాచలం రోటరీ క్లబ్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కోకపేట్ ఏకం వారు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయటం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త ,రఫీ, మధుసూదన్ రావు, నాగేశ్వర రావు ,వీరయ్య, చైతన్య రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ అజీమ్, సభ్యులు చలపతి, శ్రీధర్ రెడ్డి,, బందు నరసింహ రావు, ఎల్. వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,ఇన్నర్ విల్ సభ్యులు దారా నలిని నూకల రజని అదేవిధంగా స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ పేరుతో కొడంగల్ లంబాడి భూములను గుంజుకుంటే ప్రతిఘటిస్తాం......

- లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.
- వరంగల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేసిన ఎల్ హెచ్ పీఎస్ నేతలు
- లంబాడి భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు - లిరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్.....

సి కె న్యూస్ ప్రతినిధి: ఫార్మా కంపెనీ పేరుతో లంబాడి భూములను గుంజుకోవద్దని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా లంబాడీల భూములు గుంజుకుంటే ప్రజా ప్రతిఘటన తప్పదని వరంగల్ జిల్లాలోని అంబేద్కర్ సెంటర్లో రైతుల అక్రమ అరెస్టులకు నిరసన వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా గూగులోతు భీమ నాయక్ మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితమే వికారాబాద్ జిల్లా, మహబూబ్నగర్ జిల్లా లో లంబాడీలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే అధికారులపై దాడి జరిగిందని వివరించారు.... లంబాడీల భూములు గుంజుకుంటే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

మూసి ప్రక్షాళన పేరు తో లక్ష యాభై వేల కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్నారూ కానీ, గిరిజనుల భూములు గుంజుకుంటూ గిరిజనులకు భూమికి భూమి ఇవ్వకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా గుంజుకోవడం అనేది సబబు కాదని ఆయన అన్నారు. గత రోజు క్రితం ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కడా అధికారి, తాసిల్దార్, 500 మంది పోలీసులతో ప్రజాభిప్రాయం సేకరణ పేరుమీద అక్కడి రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వెళ్లారని,కానీ కొన్ని పరిస్థితులను అనుకలించక ప్రజలు తిరగ బడ్డారని అది కూడా ప్రభుత్వ వైఫల్యం అని తెలిపారు

అది కూడా అక్కడి రైతుల పైన విపరీతంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా అధికారులు వివరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.... దాంతోపాటు ఈరోజు రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని బేషరతుగా వారిని విడుదల చేయాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.... రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా లంబాడీలపై దాడులు ఆగడం లేదని , గిరిజన భూములను దోచుకోవడమే తప్ప వేరే పనిమేది లేదని మండిపడ్డారు.....
ప్రభుత్వ వైఫల్యం వల్లనే అధికారులపై దాడి జరిగిందని, దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు

చెవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించడం, వాటిని అమలు చేయకపోవడం అంటే ఇంకా గిరిజనులకు మోసగిస్తున్నారని



అన్నారు., మీరు ఏ విధంగానే దమనకుండా కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పిలిపిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ మోహన్ నాయక్ అఖిల్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు డిఎస్ బాలు నాయక్, బానోత్ భద్రు నాయక్, హర్య నాయక్, శ్రీను నాయక్, రాందాస్ నాయక్, శివవర్మ నాయక్, వెంకన్న నాయక్,చంద్రు నాయక్,వీరన్న నాయక్,అన్వేష్ నాయక్, తదితరులు ఉన్నారు

# మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్'కు కంటి చికిత్స బాధితులు..

- ప్రయాణ సౌకర్యార్థం జెండా ఊపి బస్ ప్రయాణానికి శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే తెల్లం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని వయసు పైబడిన పేదలు-వృద్ధులు కంటి సంబధిత అనారోగ్య సమస్యలతో భాధ పడుచుండగా మనవీయ కోణంలో, సేవాదాతృత్వానికి కొలమానంగా నిలిచే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, వారి సమన్వయ సహకారం తో ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స సిబిరము ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి తక్కువ కంటిచూపు కలిగిన వృద్దుల ను పెద్దలను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రముఖ పుష్ప గిరి నేత్ర వైద్యశాలకు పంపించేందుకు సహాయ సహ కారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న ఆయా సంస్థల ప్రతినిధుల కృషి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బస్ ప్రయాణం నిమిత్తం జెండా ఊపి ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజా నాయకులు తెల్లం వెంకటరావు.

ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, దేవుని ప్రతీక తో కూడిన మెమోంటో ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు, డాక్టర్ సంజీవరావు, -భీమవరపు వెంకటరెడ్డి, ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- మరియు డిసిఎంఎస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాసరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12, మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాస రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, సాధారణ ధాన్యం రూ. 2300 రేటును నిర్ణయించిందని రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకుల కు సూచించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొలుగోలు కొరకు 30 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని, ఈ బోనస్ డబ్బులు 10,15 రోజుల తేడాతో జమ అవుతాయి అని రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓ పీ ఎం ఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ఏ డి ఏ తాతారావు మణుగూరు ఎమ్మార్వో రాఘవరెడ్డి , ఎంపీడీవో శ్రీనివాసరావు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మాజీ సర్పంచ్ లు తాటి బిక్షం, సావిత్రి, కూచుపూడి బాబు, గాండ్ల సురేష్, ముల్క నరేష్, సైదులు, సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీమత్స్యగిరి గుట్ట డైరెక్టర్గా ఈతాప రాములు కురుమ ఎన్నిక.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 12. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోఉన్న పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ గా . కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పార్టీ బలోపేతం కోసం మరియు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన సుంకిశాల గ్రామానికి చెందిన ఈతాపు రాములు ను మత్స్యగిరి గుట్ట డైరెక్టర్గా ఎన్నికైనారు. ఈతపు రాములు మాట్లాడుతూ నాఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.



# హమాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం.

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 12, పాల్వంచలో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారాని కై కృషి చేస్తామని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి హమాలీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ హమాలీ లు వినియోగదారుల తో, వ్యాపారస్తుల తో సఖ్యతతో ఉండి, వారికి సహకరించాలన్నారు. హమాలీ సంఘ పరమైన సమస్యలే కాకుండా, వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, మాలోత్ కోటి, ధర్మసోత్ ఉపేందర్, హమాలీ సంఘం సభ్యులులి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు.

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 12,వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. మంగళవారం మానవ సేవ వాలంటరీ ఆర్గనైజేషన్, కూనవరం రోడ్డు, భద్రాచలం లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలదేనన్నారు. నిరాధారణ కు గురైన వారు సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ప్రకారం ఆర్డిఓ కోర్టులో దరఖాస్తు చేస్తే సమస్యను పరిష్కరిస్తారన్నారు. సీనియర్ సిటిజన్స్ ఒంటరితనాన్ని జయించి మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధా శ్రమాన్ని సందర్శించి అక్కడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి మూగ చెవిటి పిల్లల పాఠశాల అయిన స్పెషల్ బాల వికాసం స్కూల్, కూనవరం రోడ్డు, భద్రాచలంలో న్యాయ అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. వారికి అందుతున్న సౌకర్యాలను గురించి న్యాయమూర్తి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, సరోజినీ, రఫీ, ప్రిన్సిపల్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ పేరుతో లంబాడి భూములను గుంజుకోవద్దు




- ప్రజా అభిప్రాయ సేకరణ పేరుమీద అధికారులు లంబాడి తండాలపై దాడులా?
- భూక్యా రవి రాథోడ్
- సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

సి కె న్యూస్ ప్రతినిధి:కొడంగల్ నియోజకవర్గం గ్రామాలు రోటిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు తండాలు మరియు లగచర్ల పీర్లపల్లి తదితర గ్రామాల ప్రజలకు భూములను ఫార్మా కంపెనీ పేరుతో గుంజుకోవాలనుకోవడం ప్రభుత్వానికి తగదు ప్రజల అభిప్రాయం లేకుండా ఫార్మా కంపెనీలకు భూములను కట్టబెట్టాలి అనే కుట్రను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ముందు నుంచి డిమాండ్ చేస్తున్న ది ఈరోజు అక్కడి ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కాడ అధికారి , తహసీల్దార్,500 మంది పోలీసులతో ప్రజాభి ప్రాయ సేకరణ పేరుమీద అక్కడి రైతుల పైన విపరీతంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా అధికారులు వివరించిన తీరును తీరంగా ఖండిస్తున్నాం, కావాలనే అక్కడి ప్రజలను రెచ్చగొట్టి అధికారులు వారి పైన కేసులు పెట్టాలని ఒక దుర్భివృద్ధితో వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం జిల్లా అధికారులు పోలీసులతో ముక్కుమూడిగా మీ ఫార్మ కంపెనీలకు మి భూములు ఇవ్వాల్సిందే అని అనడంతో అక్కడి ప్రజలు ఆఫీసర్ల పై తిరుగుబాటు చేశారు, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది, దాడి నెపంతో అక్కడ ఉన్న ప్రజలపై రైతులపై లంబాడి ప్రజలపై యువకులపై తప్పుడు కేసులను నమోదు చేసి ఈ ఫార్మా కంపెనీలకు భూములులను ను కట్టబెట్టాలని చూస్తున్నది, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి చేస్తున్నది, వెంటనే ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకొని శాంతియుత వాతావరణంలో ప్రజలను సముదాయించి ఆ ప్రాంతాన్ని సందర్శించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాం మీ సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో ఇలాంటి గొడవలను అధికారులు సృష్టించడం అక్కడి రైతులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదని కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి ప్రజా వ్యతిరేక అభిప్రాయ సేకరణలు చేయకూడదని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది..

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.- జైలుకు తరలింపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,
మణుగూరు పరిసర ప్రాంతమైన రాజపేట లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని తనిఖీ చేయగా గంజాయి లభ్యమైనట్లు మణుగూరు సీఐ సతీష్ కుమార్ ప్రకటన విడుదల చేశారు అందుకు సంబంధించిన వివరాల ప్రకారం మణుగూరు ఎస్ఐ ప్రసాద్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రాజుపేట ప్రాంతంలోని గ్రౌండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అతని విచారించే క్రమంలో పారిపోతుండగా అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద ఒక కేజీ 350 గ్రాముల గంజాయి దొరికిందని తాను రామానుజవరం ప్రాంతానికి చెందిన మణి కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి రెండు కేజీల గంజాయిని 35, 000/- రూపాయలకు కొనుగోలు చేసి దానిలో కొంత నేను గంజాయి తాగినానని చెప్పగా నిందితుని అదుపులో తీసుకొని అరెస్టు చేసి మంగళవారం జైలుకు పంపడం జరిగిందని నిందితుల వివరాలు షేక్ ఇసాక్ తండ్రి పేరు మదర్, (24) క్యాజువల్ లేబర్ బిటిపిఎస్ ఫిష్ మార్కెట్ ఏరియా మణుగూరు చెందిన వ్యక్తి అని అతని వద్ద నుండి స్వాధీన పరచుకున్న సొత్తు వివరాలు కేజీ 350 గ్రాములు గంజాయి, కేటీఎం బైక్ టి జి 28 ఏ 1407 లను స్వాధీన పరుచుకున్నామని నిందితుడు గతంలో కూడా ఫిబ్రవరి నెల 2024 సంవత్సరంలో గంజాయి అమ్ముతుండగా మణుగూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు రిమాండ్ కి వెళ్లి రావడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం రామానుజవరం కు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల లో ఎస్ఐ ప్రసాద్ కానిస్టేబుల్ రవీందర్ రామారావు, పుల్లం దాస్, వెంకన్న పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి.

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**
ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారుల తో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్ , కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారాని కి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు.

ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్ మరియు పోలీస్ అధికారుల ను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, వైద్య శాఖ ల పరిధిలో ఎంతమంది ఎస్సీ ఎస్టీ ఉన్నారు,ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కస్తూరిబా మరియు అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎన్ని పాఠశాలలలో పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్పై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢ నమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచి నందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బక్కి వెంకటయ్య అన్నారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని తెలియజేశారు.

భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూలి ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు మరియు భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్ టి ఎస్ సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్టీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గిరిజనుల కు అందే విధంగా చూడాలి.

- షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**
తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం నాడు రాత్రి సారపాక లోని బి పి ఎల్ గెస్ట్ హౌస్ చేరుకున్నారు. బి పి ఎల్ గెస్ట్ హౌస్ వచ్చిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులను ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం బి పి ఎల్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ భద్రాచలంలోని ఐటిడిఎ ద్వారా గిరిజనులకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. గిరిజనులకు సంబంధించిన భూముల సమస్యలు కోర్టు సమస్యలు తప్పనిసరిగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అలాగే అర్హులైన ప్రతి గిరిజనులకు తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలనీ ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో రాంబాబు, ఏ సీఎంఓ రమణయ్య, బూర్గంపాడు తాసిల్దార్ ముజ్జిమిల్ ఖాన్, డిటి రాం నరేష్, ఏటీడీవో చంద్రమోహన్ డిఎస్ఓ ప్రభాకర్ రావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మోజి గూడెం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో వీధిలైట్ల ఏర్పాటు





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) నవంబర్ 12:**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో స్థానిక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధుల నుండి ఒక లక్ష విలువగల వీధిలైట్లు చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి మంజూరు కావడం జరిగింది. ఇట్టి వీధిలైట్లను మంగళవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో వీధి స్తంభాలకు వీధి లైట్లను గ్రామ కాంగ్రెస్ నాయకులు ఫిట్టింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్ , ఐతరాజు లక్ష్మయ్య, డాకోజీ సతీష్, ఊదరి రవి,ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్, బత్తుల నాగరాజు,బత్తుల వినోద్, చెరుకు రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి



**సి కె న్యూస్ ప్రతినిధి కొల్లాపూర్:**కొల్లాపూర్ ఆర్.ఐ.డి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కొల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అలాగే డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించినటువంటి ఆటల పోటీలలో మంగళవారం చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన క్రీ"శే" భైరపోగుల పరుశరాముడు కుమారుడు "భైరపోగుల శరత్" ఖో–ఖో ఆటలో మంచి ప్రతిభ కనబరిచాడు ఈ పోటీల్లో ఆర్.ఐ.డి పాఠశాల రెండవ బహుమతి తో గెలుపొందాడు ఈ సందర్భంగా ఆర్.ఐ.డి పాఠశాల పి–ఈటీ మమత మేడం కి చుక్కాయిపల్లి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రజా పోరాటాలతోనే జనాదరణ.

- పోడు భూముల పట్టాల కోసం మరో ఉద్యమం చేపడదాం.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**పాల్వంచ మండలంలో మరింతగా సీపీఐ నీ విస్తరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల కౌన్సిల్ సమవేశం గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజా పోరాటాలతోనే మండలంలో రోజు రోజుకు సీపీఐ కి జనాదరణ వస్తుందిని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభల కు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. పోడు భూముల సమస్యను పరిష్కరించకుంటే కోసం మరో ఉద్యమం చేపడతామని అని తెలిపారు. లిఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీను, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పు శెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నరపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, కొత్త సురేష్, వేములపల్లి శ్రీను, జకరయ్య, కొంగర అప్పారావు, జక్కుల లింగేశ్వర్, ఎల్లంకి శివరావు, మాజీ ఎంపీటీసీ ఉంద్రతి శ్రీను, గురుమూర్తి, ఖాసీం, గురవయ్య, వెంకట ముత్యం, మాజీ సర్పంచులు భూక్య విజయ్, మాలోత్ హరి, సపవట్ వెంకటరమణ, జర్పుల మోహన్, బాదావత్ శ్రీను, శెట్టి ప్రసాద్, అమృత రావు, వజ్జా వాసు, మేరమ్మ, రంజిత్, సిహెచ్ శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, కృష్ణ, రమేష్, లచ్చిరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిది.
- మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం లాంటిదని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. మంగళవారం నాడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కలను అందచేశారు. చెక్కులు అందుకున్న వారు సాయి కుమార్ ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ 60000, రూపాయలు,రాజేందర్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ బాలాజీ నగర్, 60000 రూపాయలు,రాజేశ్వరి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ 60000 రూపాయలు,సమద్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బృందావన్ కాలనీ 60000 రూపాయలు,అమూల్య దమ్మైగూడ మున్సిపాలిటీ 60000 రూపాయలు,బి మల్లేష్ మూడు చింతలపల్లి మూడు చింతలపల్లి గ్రామం 60000 రూపాయలు,కీర్తిశేషులు రాఘవరెడ్డి మూడు చింతలపల్లి మండల్ కొల్తూరు గ్రామం 60000 రూపాయలు అందుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడు బొమ్మల పల్లి నరసింహ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు



సాయి పేట శ్రీనివాస్, దమ్మాయిగూడ కౌన్సిలర్ వెంకటేష్, బొక్క ప్రభాకర్ రెడ్డి, విశ్వం, బొమ్మకు శ్రీనివాస్, రాధాకృష్ణ, జై నర్సింహులు, బొక్క సంజీవరెడ్డి, వెంకటేష్ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ పై దాడి బాధాకరం..

- దోషులను శిక్షించాలి.
- నిరసన తెలియజేసిన పినపాక తహశీల్దార్ ఉద్యోగులు



**సి కె న్యూస్, పినపాక, నియోజకవర్గ నవంబర్ 12,**వికారాబాద్ జిల్లా,దుద్యాల మండలం ,లగచర్ల గ్రామంలో ఔషద పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వెళ్ళిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది అన్నారు.ఈ దాడికి నిరసనగా మంగళవారం పినపాక మండల తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. ఈ నిరసనలో తహశీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్,సర్వేయర్ నరేష్, సురేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ గాంధీ నగర్ కాలనీ లో 10 లక్షల మున్సిపల్ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్ , డివిజన్ నాయకులు గుండ్ల నాగేష్ , సాంబయ్య , నాయకం భాస్కర్ , కాలనీ అధ్యక్షుడు సింగన్న బాలరాజు, యూసుఫ్, మరియు బస్తీ నాయకులు తదితర మహిళలు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన మేయిర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు నాయకులకు స్థానిక ప్రజలు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# అంగన్ వాడీ కేంద్రాలకు చేర్స్ అందజేసిన అయిత పరంజ్యోతి



**నవంబర్ 12 (సీ కే న్యూస్ ) చేగుంట :**
చేగుంట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు అయిత పరంజ్యోతి తన చిన్న కుమారుడు కార్తికేయ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు కుర్చీలు మరియు టేబుల్ అందజేశారు. ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చిన్నపిల్లలు వారి ఆనందం చిరునవ్వులే మనకు ఆశీర్వాదాలని వారికోసం ఎంత చేసిన తక్కువేనని తెలిపారు. వడ్ల నవీన్ కుమార్ అయిత కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రాల చదువుకున్న చిన్నారులకు కుర్చీలు ఇవ్వడం చాలా సంతోషమని అంగన్వాడి టీచర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి ,వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, సంధ్యారాణి, అంగన్వాడి టీచర్లు రేణుక, వాణి,సుగుణ, పద్మ, ఆయాలు, జ్యోతి,సంతోషమ్మ,అమాలి సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఎగ్గడీ శేఖర్,కార్తికేయ, బన్నీ, బంటి, రామలింగం, రఘు రాములు, సిద్ధి రాములు, స్టాలిన్ ( నర్సింలు ) , విష్ణు, సోమరాజు,పండు, వికాస్ చేతన్ , శ్రీలేఖ,ఆయాలు, చిన్నారు తదితరులుపాల్గొన్నారు.

# 9 మైలు తండా లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దహనమైన ఇల్లులు.

- 15 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్.





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 12,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, 9 వ మైలు తండ గ్రామం, గ్రామ పంచాయతి నివాసులు అజ్మీర గణేష్, అజ్మీర బాస్య రెండు కుటుంబాలు నివాసం ఉంటున్న పూరిగుడి ఇండ్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తొ దహనమైన విషయాన్నీ తెలుసుకొని వచ్చిన ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య సోదరుడు భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆ రెండు పేద కుటుంబాల కు 15,000/- వేల రూపాయల నిత్య అవసర సరుకులు, వంట సామాన్లు తక్షణమే ఇప్పించి సహాయం చేశారు అధికారుల తో మాట్లాడి, ఆ రెండు కుటుంబాల కు భరోసా ఇచ్చారు వారితో స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ భద్రు నాయక్, మండల నాయకులు ఈది గణేష్, బోడ మంగీలాల్ నాయక్, రామారావు, సర్దార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం డిపోకు చెందిన నూతన బస్సులను ప్రారంభించిన “ఎమ్మెల్యే డా” తెల్లం వెంకటరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**
భద్రాచలం నుండి నిత్యం రాజధానికి ప్రయాణించేందు కు ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన “2 ఏ/సీ స్లీపర్ బస్సుల ను” స్థానిక భద్రాచలం డిపో మేనేజర్ వారి సమక్షం లో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు.
ఈ సందర్భంగా డిపో యాజమాన్యం మరియు సిబ్బంది ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ని శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యాజమాన్యం, డ్రైవర్లు, సిబ్బంది- మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము భీమవరపు వెంకటరెడ్డి, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్ పుల్లగిరి నాగేంద్ర, జమిర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి



- కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు
- ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్-12:**
ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు.
మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు.
జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు.
రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. %ూాష్ఱజఅ% కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -12:**
రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు.
తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.
నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు.
మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు.
రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు.
మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాసపద స్థితిలో వ్యక్తి మృతదేహం..

**పెబ్బేరు నవంబర్12 (సి కే న్యూస్)**



అనుమానాసపద స్థితిలో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిళ్ళ కిష్టారెడ్డిపేట గ్రామంలో జరిగింది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారెడిపేటకు చెందిన ధూపం పెద్దయ్య (55) కు ఇంట్లో కొద్దిరోజులుగా కుమార్తె వివాహం గురించి కుటుంబ కలహాలు చోటు చేసుకున్నాయి. ఈ విషయమై పెద్దయ్య సోమవారం రాత్రి అందరూ నిద్ర పోయాక రేకులతో నిర్మించిన వంట గదిలో ఉన్న పైకప్పు రాడ్డుకు అడ్డపంచెతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతుడిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతుడి సోదరుడు ధూపం సర్వేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే పెద్దయ్య మృతిపై కాలనీ వాసులు, స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలే కుమార్తె వివాహం కుదరగా కొల్లాపూర్ కు చెందిన ఇద్దరు బావమరుదులు,కుమారులు, భార్య అందరూ కలిసి క్రైస్తవ పద్ధతిలో పెళ్లి జరిపించాలని చెప్పగా.. అందుకు పెద్దయ్య ఒప్పుకోకపోగా హిందూ సంప్రదాయం ప్రకారమే చేయాలని పట్టుబట్టినందుకే అందరూ కలిసి సోమవారం మధ్యాహ్నం పెద్దయ్య కాళ్లు, చేతులు కట్టేసి కొట్టినట్లు స్థానికులు చెప్పారు.రాత్రికి రాత్రే అందరూ కలిసి పెద్దయ్యను ఏదోరకంగా చంపి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని అనుమానాలు వ్యక్తం చేశారు.స్థానికులు మొదట పోలీసులకు హత్య జరిగిందని సమాచారం ఇవ్వడంతో పోలీసులు డాగ్ స్క్వాడ్ ను పిలిపించి విచారణ చేసినట్లు తెలిసింది.ఈ ఘటన విషయమై పోలీసులు పెద్దయ్యకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు తెలిపారు

# పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గణేష్ బాబు....



**పెబ్బేరు నవంబర్12 (సి కే న్యూస్)**
మున్సిపల్ కమిషనర్ గా గణేష్ బాబు మంగళవారం బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహించిన గణేష్ బాబు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు మాట్లాడుతూ.. పెబ్బేరు మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన సమాచారం అందించాలన్నారు.ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. పెబ్బేరు పట్టణంలో కులగణన సర్వే విజయవంతంగా నడుస్తుందని తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ చాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన గణేష్ బాబును ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు

# గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ
- 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు
- గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -12:**ఖమ్మం జిల్లాలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పరీక్షా నిర్వహణ విధుల అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాల ప్రకారం నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అన్నారు. పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజు పరీక్ష నిర్వహణ విధుల అధికారులు చేయవలసిన పనులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనల ప్రకారం ఖమ్మంలోని విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ప్రిన్సిపాల్ లను రీజనల్ కో ఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి ప్రభుత్వ వైద్య కళాశాల ఓల్డ్ ట్రెజరీ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ప్రతి 3 నుంచి 5 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.

గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపీడీవోలను జాయింట్ రూట్ అధికారులుగా నియమించామని అన్నారు.

ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులుగా నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పరీక్షల కోఆర్డినేటర్లు కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు....

- తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- నెల రోజులలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పెండింగ్ భూ సమస్యలు, కేసుల పరిష్కారానికి చర్యలు
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మెరుగైన విద్య అందే దిశగా పటిష్ట చర్యలు
- విద్యార్థుల సంక్షేమానికి ప్రయోగాత్మక చర్యలు చేపట్టిన కలెక్టర్ కు అభినందనలు
- ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, సి.పి.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,నవంబర్ -12:**ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కమీషన్ గౌరవ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రీ, పోస్టు మెట్రిక్ రెసిడెన్షియల్ హాస్టల్స్, ఇందిరా మహిళా శక్తి, కార్పొరేషన్ రుణాలు దళిత బంధు, పెండింగ్ భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల నమోదు వంటి వివిధ అంశాలను అధికారులు కమీషన్ కు వివరించారు.

ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉన్న వివిధ రకాల సమస్యలను సంబంధిత వర్గాల ప్రజలు కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు.

ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, పెండింగ్ ఎస్సీ, ఎస్టీ రెవెన్యూ భూ సంబంధిత కేసుల పరిష్కారానికి అవసరమైన నివేదికలు తెప్పించుకోవాలని, మొత్తం పెండింగ్ దరఖాస్తులను నెల రోజుల వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అంగన్వాడి కేంద్రాలలో అధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు వెళ్తారని, ఇక్కడ అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ఎం.జి.ఎన్.ఆర్. జి.ఎస్. పథకం క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలకు 5 నుంచి 10 కోట్ల వరకు నిధులు పెట్టి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక తయారు చేస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ అద్దె భవనాల్లో ఉన్న 300 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయించుకోవాలని, డిసెంబర్ నెలలో ప్రారంభించి మార్చి నాటికి పనులు పూర్తి చేసే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమీషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.

ఖమ్మం జిల్లాలో విద్యార్థుల సంక్షేమం దిశగా ఆలోచించి కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు, మధ్యాహ్న భోజన నాణ్యత పెంపు, ఆంగ్ల పరిజ్ఞానం పెంపుకు చర్యలు వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్న కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కిచెన్ గార్డెన్, జిల్లా అధికారుల పాఠశాలల తనిఖీ వంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉండే పంచాయతీ కార్మికులకు భీమా కల్పించడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభ్యున్నతి ఆలోచనలతో శాంతియుత వాతావరణంలో ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి సూచనల మేరకు గత మూడు నెలలుగా రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను సందర్శించి సమగ్రమైన రిపోర్టు అందించామని అన్నారు. గురుకులాల మరమ్మత్తులకు అవసరమైన నిధులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్ ను కోరారు.

పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి గారికి ఖమ్మం వేదిక ద్వారా కమీషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాలలో లోటు పాట్లను పరిష్కరించాలని అన్నారు.

జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలు చేయాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికతో వింటూ మానవీయ దృక్పథంతో పోలీసులు పని చేయాలని అన్నారు.

పుత్తూరులో స్మశాన వాటికను నరేగా నిధులతో ఏర్పాటు చేయాలని సూచించారు. గుట్కా మందు, గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ అవగాహన కార్యక్రమాలు మొక్కుబడిగా కాకుండా పకడ్బందీగా జరగాలని కమీషన్ చైర్మన్ సూచించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రెవెన్యూ సంబంధించి 40 ఎస్సి, ఎస్టీ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, కమీషన్ ఆదేశాల మేరకు నెల రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఖమ్మం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి మొత్తం 41 ప్రీ మెట్రిక్, 11 పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు అమలు చేస్తున్నామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద 8 పాఠశాలలు, 6 కార్పొరేట్ కళాశాలల్లో బలహీన వర్గాల పిల్లలకు విద్య అందిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో మొత్తం 13 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 1 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఉన్నాయని, వీటిలో 8105 మంది విద్యార్థులు చదువుతున్నారని, 8 సొంత, 6 ప్రైవేట్ భవనాల్లో ఈ కళాశాలలు నడుస్తున్నాయని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 8 రెసిడెన్షియల్ పాఠశాలలు నడుస్తున్నాయని అన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నారని తెలిపారు.

పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని, రాబోయే రోజులలో 200 పాఠశాలలకు కిచెన్ గార్డెన్స్ విస్తరించే దిశగా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని ప్రోత్సహించేందుకు 20 పాఠశాలల్లో ముందస్తుగా వుయి కెన్ లర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, రాబోయే నెల రోజులలో 200 పాఠశాలలకు ఈ కార్యక్రమం విస్తరిస్తామని తెలిపారు.

మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3322 దళిత బంధం యూనిట్లు గ్రౌండ్ చేసుకున్నామని, వీటి పని తీరుపై ఇటీవలే సర్వే నిర్వహించి 1400 యూనిట్లు డైవర్ట్ అయి ఉండటం గమనించామని అన్నారు. మొదటి దశలో సహాయం పొంది సరిగ్గా యూనిట్లు నడిపిన వారికి రెండవ దశ సహాయం విడుదల చేశామని అన్నారు. డైవర్టైన యూనిట్ ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పెరిగిన పడకల సంఖ్య ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు జరుగనందున పారిశుధ్య సిబ్బందికి వేతనాలు పెండింగ్ ఉన్నాయని, జిల్లా మంత్రి వర్యులతో సమన్వయం చేస్తున్నామని త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద జిల్లాలో పోలీస్ శాఖ తరపున క్రియాశీలమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కమీషన్ తరపు నుంచి వచ్చిన పిటీషన్లను సంపూర్ణంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టామని తెలిపారు.

కేసులు రిజిస్టర్ చేయడంలో ఎక్కడ అలసత్వం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం సుమారుగా 80 నుంచి 90 కేసులు వస్తున్నాయని, వీటిని విచారించి సకాలంలో ఛార్జ్ షిట్ నమోదు చేస్తున్నామని తెలిపారు. కేసులలో ఆధారాలు పకడ్బందీగా నమోదు చేస్తూ నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టామని తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, ఏ.సి.పిలు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 24న కమ్మ మహాజన సంఘం నేతల వన భోజనాల కార్యక్రమం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**
వన సమారాధాన ఖమ్మం వెలుగుమట్ల జటవీ పార్కులో ఏర్పాటు వన భోజనాల విజయవంతానికి కమిటీల ఏర్పాటు మీడియా సమావేశంలో కమ్మ మహాజన సంఘం నేతలు

ఖమ్మల కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మసం సందర్భంగా ఈనెల 24న వన సమారాధాన (వన భోజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అంచీ పార్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో వినూత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ ఏరులో ఎడమ వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగో ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరముణులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. వన భోజకాల కార్యక్రమంలో ఈ ఏడాది ఆటపాటలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అలిపారు. అదేవిధంగా గ్రాచీలు కీడలైనటువంటి కబడ్డీ, వాలీబాల్, ఇతరత్రా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మల నగరం లోని అన్ని ప్రధాన సెంటర్ల నుంచి వెలుగుమట్ల పార్చుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులం దరిని ఆహ్వానిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. ఈ సమావేశులో నిర్వహకులు మొల్ల సురేష్ గుడవల్లె నాగేశ్వరరావు, రావూరి సైదబాబు, చంద్ర రాలబాబు, మిక్కిలినేని నరేంద్ర, జట్ల శ్రీను పోట్ల వీరేందర్, సరిపూడి సతీష్, తూము శివ, నెల్లూరి కోటేశ్వరరావు, బోండ్ల సత్యనారాయణ తడితరులు పాల్గొన్నారు.

# జెన్పాక్ట్ కు ఎంపికైన 36 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జెన్పాక్ట్ కు తమ కళాశాల నుండి 36 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లేఆఫ్ ల పేరుతో ఉద్యోగస్తులను తొలగిస్తున్న ఈ తరుణంలో కూడా తమ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మిగిలి ఉండగానే ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు.

తెలంగాణా అకాడమీ ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు జెన్పాక్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలో 36 మంది విద్యార్థులు తదుపరి రౌండ్కు ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కంటెంట్ మోడరేటర్ ఉద్యోగానికి గాను తదుపరి ఎంపిక వరంగల్ నిర్వహిస్తారని, చివరి దశలో ప్రతిభ చూపిన వారికి నెలకు 15,000 రూపాయలు అందుతాయని వారు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు.

అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాలతో బైటికి వెళ్ళేలా ప్రణాళికలు రచించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగం అనే ధ్యేయంగా పని చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఖమ్మం జిల్లా రిలేషన్ షిష్ ఆఫీసర్ పి. దినేష్, జెన్పాక్ట్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూట్మెంట్ టి. సామ్ సంగ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన తుంబూరి దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం " రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన "తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జీ తుంబూరి దయాకర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,కొడాలి గోవిందా రావు,కోర్లకుంటా నాగేశ్వరరావు,కుక్కల హన్మంతరావు,బచ్చులకూర నాగరాజు,మరియు రాజేశ్వరపురం గ్రామం ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..